బస్సులను వేగంగా నడపొద్దు

కర్ణాటక డ్రైవర్లను సన్మానించి రోడ్డు నిబంధనలపై అవగాహన

కర్ణాటక బస్సు డ్రైవర్లను సన్మానిస్తున్న ప్రజలు, నాయకులు

జహీరాబాద్, అక్టోబర్ 17: బస్సులను అతివేగంగా నడుపొద్దని కర్ణాటక బస్సు డ్రైవర్లకు జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు కోరారు. గురువారం న్యాల్‌కల్ మండలంలోని గంగ్వార్ చౌరస్తాలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, యువకులు, ప్రజలు కలిసి కర్ణాటక బస్సులను నిలిపివేశారు. ఇటీవల మండలంలోని గణేశ్‌పూర్ గ్రామ శివారులో బస్సు బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు, ఖలీల్‌పూర్ గ్రామ శివారులోని నారింజ వాగు ప్రాజెక్టు సమీపంలో ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. కర్ణాటక బస్సులు జహీరాబాద్–బీదర్ మార్గంలో అతివేగంగా వెళ్తున్నాయని గ్రహించిన ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, యువకులు, ప్రజలు బస్సులను నిలిపివేశారు. ఈ రోడ్డు మార్గంలో బస్సులను అతివేగంగా నడపొద్దని కోరుతూ రూరల్ సీఐ జక్కుల హనుమంతు సమక్షంలో కర్ణాటక డ్రైవర్లను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు మల్లప్ప, రంజీత్‌కుమార్, వినోద్‌కుమార్, బలరాం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రంజిత, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

రాయసముద్రం చెరువును అభివృద్ధి చేయాలి

రామచంద్రాపురం, అక్టోబర్ 17: రాయసముద్రం చెరువుని అభివృద్ధి చేయాలని మత్స్యకారుల సొసైటీ సభ్యులు కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్‌ని కోరారు. గురువారం ఆర్సీపురంలోని వార్డు కార్యాలయంలో వార్డు అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఇటీవల మత్స్యకారుల సొసైటీ సభ్యులు గాంధీ, శ్రీను రాయసముద్రం చెరువు అభివృద్ధికి రూ.11కోట్లు మంజూరైతే నామమాత్రం పనులు చేసి అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాప్రతినిధులు కోట్లు దండుకున్నారని ఓ వీడియోను సోషల్‌మీడియాలో పెట్టాడు. ఈ విషయంపై అధికారులతో వివరణ ఇప్పించారు. ప్రతిపని టెండర్ రూపంలోనే జరుగుతుందని, ఏదైనా వివరాలు కావాలంటే జీహెచ్ఎంసీ కార్యాలయానికి వెళ్లి తీసుకోవాలని సూచించారు. అనవసరంగా బురదజల్లె ప్రయత్నం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. దీనిపై గాంధీ శ్రీను స్పందిస్తూ ఆవేశంలో వీడియో పెట్టడం జరిగిందని, చెరువు అభివృద్ధికి వచ్చిన నిధులపై తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. చెరువు అభివృద్ధికి వచ్చిన నిధులు, జరిగిన పనులపై వివరాలు అందజేస్తామని ఉపకమిషనర్ సురేశ్ తెలిపారు. గుర్రపుడెక్క తొలగింపునకు రూ.19లక్షలు మంజూరు కాగా టెండర్ రద్దు అయిందని అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా మత్స్యకారుడు శ్రీను రూ.6లక్షల వరకు గుర్రపుడెక్క తొలిగింపునకు ఖర్చు చేశాడు. ఆ పైసలు ఇవ్వాలని ఆయన అధికారులను డిమాండ్ చేయడంతో అనుమతులు లేకుండా ఎందుకు పనులు చేశారని అధికారులు తిరిగి ప్రశ్నించారు. డీసీ సురేశ్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు పలువురి శుభాకాంక్షలు

ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి, అక్టోబరు 17: బీఆర్ఎస్ నేతలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్ కొత్తపల్లి (శ్రీకాంత్) నాని, మాజీ జడ్పీటీసీలు కొండల్‌రెడ్డి, శివరాజ్ పాటిల్, మనోహర్‌గౌడ్, సీడీసీ మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు సత్యనారాయణ, ప్రేమానందనం, ఆంజనేయులు, మైనార్టీ మహిళలు, నాగరాజుగౌడ్, జీవి శ్రీనివాస్, గండేమల్లే రాజు, నట్‌రాజ్, చిన్నా ఉన్నారు.

విశ్వ వేదికపై ప్రతిభ చాటిన విద్యార్థిని

గవ్వర లాస్య

బొల్లారం, అక్టోబర్ 17: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జాయిన్ ఇంటర్నేషనల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని గవ్వర లాస్య ఇంటర్ జనరేషన్ గ్లోబల్ ఈవెంట్ నాలెడ్జి కేఫ్ -2024కు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ శ్రీనివాస్, డైరెక్టర్ సతీశ్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ ఈవెంట్లో ఐదు దేశాల నుంచి ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీ పడగా, అందులో విద్యార్థిని లాస్య ఒకరని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం గ్లోబల్ స్థాయిలో నిర్వహించిన ఈవెంట్లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లాస్య వర్చువల్‌గా 120 నిమిషాల పాటు నాలెడ్జి కేఫ్ మూడు రౌండ్లలో పాల్గొని ప్రతిభ చాటారు. ప్రతిభ చాటిన విద్యార్థినిని పాఠశాల డైరెక్టర్ సతీశ్‌కుమార్, కోఫౌండర్ స్మిత భోగరాజు, ప్రిన్స్‌పాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ నాగరాణి అభినందించారు.

భవానీ మందిరంలో ప్రత్యేక పూజలు

చైర్‌పర్సన్ అపర్ణపాటిల్, తదితరులను సన్మానిస్తున్న దృశ్యం

సంగారెడ్డి, అక్టోబర్ 17: నవరాత్రి పూ జల్లో భాగంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు అందుకునే మహిళా భక్తులు తమ కోర్కెలు తీర్చాలని భవానీ మాతను వేడుకున్నారు. గురువారం సదిశిపేట పట్టణంలోని హట్కురిపేటలోని భవసార్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో భవానీ మందిరంలో పూజకార్యక్రమాలు అంగరంగ వైభోపేతంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణపాటిల్, వైస్ చైర్మన్ చింత గోపాల్, బీఆర్ఎస్ యువనేత చింత పాయిరాం భవాని మాత పూజల్లో పాల్గొన్నారు. మహిళా భక్తులు అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మధ్యాహ్నం తీర్థప్రసాదాలు, మందిరం కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాలలో బీఆర్ఎస్ నాయకులు భవాని మందిరం ఆలయ కమిటీ అధ్యక్షుడు వాదోని చంద్రశేఖర్, కమిటీ సభ్యులు అర్జున్‌రావు, శ్రీనివాస్, పతంగ్ రాజు, నాగేందర్, నాగేష్, తులసిదాస్, హరి నర్సింగ్‌రావు, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్వీ నేతలు

నారాయణఖేడ్: తెలంగాణ భవన్‌కు తరలివెళుతున్న నాయకులు

రామచంద్రాపురం: హైదరాబాద్ తరలివెళ్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

నారాయణఖేడ్, అక్టోబర్ 17: గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశానికి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్వీ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు అంజాగౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం మేరకు విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. నాయకులు మచ్చందర్, ప్రశాంత్‌సాగర్, కృష్ణప్రసాద్, సూర్యప్రకాశ్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, నరేశ్‌గౌడ్, రమేశ్, ప్రమోద్‌గౌడ్ ఉన్నారు.

రామచంద్రాపురం నుంచి..

రామచంద్రాపురం, అక్టోబర్ 17: బీఆర్ఎస్వీ ముఖ్యనాయకుల సమావేశానికి సంగారెడ్డి జిల్లా నుంచి యువజన నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బీఆర్ఎస్వీ జిల్లా కో–ఆర్డినేటర్ తొంట కృష్ణకాంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం యువజన నాయకులకు దిశానిర్దేశం చేశారని తెలిపారు.

జహీరాబాద్: తెలంగాణ భవన్‌కు తరలివెళ్లిన బీఆర్ఎస్వీ నాయకులు

నాయకులు మేరాజ్‌ఖాన్, సందీప్, చెన్నారెడ్డి, మాణిక్‌యాదవ్, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రావణ్‌యాదవ్, శైలేష్‌రాజ్, శాంతికుమార్, నాని, రాకేశ్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి నేటితరానికి స్ఫూర్తి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 17: ఆదికవి మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం నేటి తరానికి అవసరమని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్వో పద్మ జారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి జగదీశ్ పాల్గొన్నారు. రామాయణ గ్రంథ రచయిత వాల్మీకి మహర్షి జయంతిని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, వాల్మీకి బోయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామాయణాన్ని రచించి ప్రపంచానికి తెలియజెప్పిన ఆది కవి వాల్మీకి మహర్షి అని కొనియాడారు. రామాయణం భారత దేశ ఇతిహాసంగా విరాజిల్లుతున్నదని కీర్తించారు.

సంగారెడ్డి కలెక్టరేట్: మహర్షి వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ క్రాంతి



రాయికోడ్: ఇటిక్యాపల్లి గ్రామంలోనివాళులర్పిస్తున్న దృశ్యం

బొల్లారం: నివాళులర్పిస్తున్న కమిషనర్ మంగతాయారు, మున్సిపల్ సిబ్బంది

కోహీర్: నివాళులర్పిస్తున్న వాల్మీకి బోయ సంఘం నాయకులు

మునిపల్లి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేశ్

ఎస్పీ ఆకస్మిక తనిఖీ

మునిపల్లి, అక్టోబర్ 17: ఎస్పీ చెన్నూరి రూపేశ్ గురువారం మునిపల్లి పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. గురువారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల నమోదును వెంటవెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కేసులను ఛేదించుటకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకొని కేసులు ఛేదించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. నిషేధిత గుట్కా, గంజాయి, పాన్ మసాల, సిగరెట్ అమ్మకాలు రవాణాను పూర్తిగా నియంత్రించాలని సూచించారు. హైవేలపై హై–రిజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి గ్రామాలు, ప్రధాన కూడళ్ల వద్ద వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్‌లను గుర్తించి సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చర్యలు తీసుకుంటూ నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావ్, డీఎస్పీ సత్తయ్యగౌడ్, ఎస్ఐ రాజేశ్‌నాయక్ పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ఇండ్ల పరిశీలన

బొల్లారం, అక్టోబర్ 17: మున్సిపాలిటీ పరిధిలోని 4, 15 వార్డుల్లో కౌన్సిలర్లు నిహారిక వరప్రసాద్ రెడ్డి, సంతోషాలక్ష్మా రెడ్డి గురువారం పర్యటించారు. అడపాదడపా కురుస్తున్న భారీ వర్షాలకు లక్ష్మీనగర్ కాలనీలో శిథిలావస్థకు చేరిన ఇండ్లను పరిశీలించారు. పాంచి ఉన్న ప్రమాదాన్ని ముందే పసిగట్టి ప్రజలతో వెంటనే ఇండ్లను ఖాళీ చేయించి వేరే చోటుకు తరలించాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది దినేశ్, నవీన్, స్థానికులు సతీశ్, భాస్కర్, రాకేశ్, సురేశ్, రమేశ్ పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

రాయికోడ్, అక్టోబర్ 17: మండల కేంద్రమైన రాయికోడ్‌లో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గురువారం రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామానికి చెందిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య రూ.51వేలు విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఆధ్యాత్మిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటానన్నారు.

అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు కేటాయించాలి

కలెక్టర్ వల్లూరి క్రాంతికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 17: నియోజకవర్గంలో పరిశ్రమలు ఇస్తున్న సీఎస్ఆర్ నిధులు గ్రామాల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతిని కోరారు. గురువారం కలెక్టరేట్‌లో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. జిన్నారం, పటాన్‌చెరు, గుమ్మడిదల మండలాల్లోని వందల పరిశ్రమల లాభాల్లోంచి కొంత భాగం కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధి(సీఎస్ఆర్)కి కేటాయించి, గ్రామల అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. ఈ నిధులను జిల్లాలోని ఇతర ప్రాంతాలకు కేటాయించడం మూలంగా, పరిశ్రమలకు భూములు అందజేసి, కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు అభివృద్ధికి దూరం అవుతున్నారన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. సీఎస్ఆర్ నిధులుంటే అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పెండింగ్ బిల్లులు కూడా త్వరగా విడుదల చేసేలా చూడాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే చెప్పారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

రామచంద్రాపురం, అక్టోబర్ 17: ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల విషయంలో సంపూర్ణ సహకారం అందించాలని భెల్ ఈడీ కేబీ.రాజాని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విజ్ఞాప్తి చేశారు. గురువారం భెల్ ఈడీ కార్యాలయంలో కేబీ.రాజాని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రత్యేకంగా కలిసి పలు అంశాలను ఆయనతో చర్చించి వినతిపత్రం అందజేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంఐజీ ఫేజ్–2 పరిధిలో అంతర్గత మురుగునీటి కాల్వ నిర్మాణ పనులు, ముఖద్వారం నుంచి అన్నమయ్య ఎన్‌క్లేవ్ మీదుగా మ్యాక్‌సొసైటీ వరకు రోడ్డు మార్గాన్ని మూసివేశారని, వెంటనే ప్రారంభించాలన్నారు. అంతర్గత రహదారుల మరమ్మతు పనులకు అనుమతించాలని కోరారు. కార్యక్రమంలో భెల్ అధికారులు, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, కౌన్సిలర్లు బాబ్జీ, లచ్చిరాం, సరిత రెడ్డి, పావనిప్రసన్న, నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

బొల్లారం, అక్టోబర్ 17: ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ కోలన్ రోజా బాల్‌రెడ్డి అన్నారు. గురువారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 13, 22 వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 13వ వార్డులో రూ.30 లక్షలు, 22 వార్డు మల్లన్న బస్తీలో రూ.49.80 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చైర్‌పర్సన్ రోజాబాల్ రెడ్డి, కమిషనర్ మంగతాయారుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజల కనీస అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వేణుపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ఏఈ కిష్టయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

మాట్లాడుతున్న ఎంపీ ప్రేమచంద్రన్

పటాన్‌చెరు, అక్టోబర్ 17: యువత రాజకీయాల్లోకి రావాలని కొల్లాం లోక్‌సభ సభ్యుడు, రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి ఎస్‌కే ప్రేమచంద్రన్ పిలుపునిచ్చారు. చేంజ్–మేకర్స్ పేరున గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాజకీయాలపై యువత విముఖత చూపడం సరికాదన్నారు. రాజకీయ, పార్లమెంటరీ విషయాల్లో వారికి అవగాహన కల్పించాలన్నారు. వార్డు సభ్యుడి స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఐదు సార్లు ఎంపీగా ఎదిగిన తన ప్రస్థానాన్ని వివరించారు. పాలకులు అభివృద్ధి పేరుతో పర్యావరణ సమతుల్యతను విస్మరించొద్దని, రాజకీయ చర్చల్లో పర్యావరణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమాన్ని ప్రొఫెసర్ డీఆర్‌పీ చంద్రశేఖర్ సమన్వయం చేయగా గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ వందన సమర్పణ చేశారు. అత్యంత నిజాయితీగల నాయకుల్లో ప్రేమచంద్రన్ ఒకరని కొనియాడారు. గీతం ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావుతో కలిసి ఆయన్ను ఘనంగా సన్మానించారు.

సర్వీస్ రోడ్డుపై పోటెత్తిన వరద

బొల్లారం, అక్టోబర్ 17: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సర్వీస్ రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. బొల్లారం మున్సిపాలిటీ శివారులోని ఔటర్ సర్వీస్ రోడ్డుపై వరద నీరు భారీగా చేరింది. ఔటర్ అండర్ పాసింగ్ బ్రిడ్జి కింద భారీ స్థాయిలో వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మల్లంపేట్ నుంచి దుండిగల్, మియాపూర్, బొల్లారం, పటాన్‌చెరు వెళ్లాలంటే ఇదే రూట్. దీంతో ఈ రూట్‌లో వర్షం కురిసినప్పుడల్లా భారీగా వరద నీరు రోడ్డుపై నిలిచిపోవడం, అప్పటికప్పుడు తాత్కాలిక చర్యలు చేపట్టడం కాకుండా శాశ్వత పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు స్థానికులు కోరుతున్నారు.

బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నారాయణఖేడ్, అక్టోబర్ 17: నారాయణఖేడ్‌లోని జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులకు గురువారం సేవోద్గం ఫౌండేషన్ సౌజన్యంతో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి చేతుల మీదుగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించే దిశగా సేవోద్గం ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇటీవల ఇదే పాఠశాలలో బ్రెస్ట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మన్మధ కిశోర్, సేవోద్గం ప్రతినిధులు జయశ్రీ, చందరశేఖర్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

బోర్వట్ల పెద్ద చెరువులో చేపలు మృతి

హత్నూర, అక్టోబర్ 17: మండలంలోని బొర్వట్ల పెద్దచెరువులో గురువారం చేపలు మృతిచెందినట్లు మత్స్యకారులు తెలిపారు. పెద్ద చెరువు పైభాగంలో రసాయన పరిశ్రమలు ఉండటంతో ఇటీవల కురిసిన వర్షాలకు వ్యర్థజలాలు చెరువులో చేరి ఉంటాయని తెలిపారు. చెరువులో ఒకే రకానికి చెందిన చేపలు మృతిచెందడంతో వ్యర్థ జలాల కారణంగా మృతిచెందాయా, లేక ఇతర కారణాలే మైనా ఉన్నాయా? అని అనుమానం వ్యక్తం చేశారు. అధికారులు పరిశీలించి చేపల మృతికిగల కారణాలు తెలపాలని కోరారు.

సికింద్లాపూర్‌లో ప్రపంచ ఆహార దినోత్సవం

హత్నూర, అక్టోబర్ 17: మండలంలోని సికింద్లాపూర్‌లో సత్య శోధక యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలంలోని 15గ్రామాల రైతులు, యువతీ, యువకులు, మహిళలు పాల్గొనగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంటలు పండించడానికి వాడుతున్న క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఎన్నోరకాల ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుందన్నారు. రైతులు సాగులో సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. సంఘం అధ్యక్షుడు శివాజి, సభ్యులు రేణుక, ప్రశాంత్, విక్రమ్, దేవ్, కూడలి మేనేజర్ వీరేశం పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

జహీరాబాద్, అక్టోబర్ 17: న్యాల్‌కల్ మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామంలో శుక్రవారం నుంచి గ్రామ దేవతాల విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా శుక్రవారం ఉదయం గణపతి, గౌరీ పూజ, తదితర పూజలతో పాటు హోమం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం ఊరడమ్మ, లక్ష్మీదేవి, భూలక్ష్మి, పోచమ్మ, కేశమ్మ, నాగులు, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన, ఆదివారం అమ్మవార్లకు బోనాల ఊరేగింపు, మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

క్రీడాకారుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 17: జిల్లాలో ఖేలో ఇండియా సెంటర్స్‌ను ఏర్పాటు చేసేందుకు అర్హులైన క్రీడాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఖానీం బేగ్ గురువారం ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ సూచనల మేరకు ఖేల్ ఇండియా కార్యక్రమం కింద అర్హతలు గల పాస్ట్ చాంపియన్ అథ్లెట్స్, ఆర్గనైజేషన్ నుంచి వివిధ విభాగాల్లో దరఖాస్తులు కోరుతున్నట్లు వివరించారు. వివరాలకు 79817 98957ను సంప్రదించాలన్నారు.

ఓటరుగా నమోదు చేయించుకోవాలి

కోహీర్, అక్టోబర్ 17: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మూడు సంవత్సరాల అనుభవం ఉన్న ఉపాధ్యాయులందరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంఈవో జాకీర్ హుస్సేన్ కోరారు. గురువారం కోహీర్ పట్టణంలోని ఎంఈవో కార్యాలయంలో ఉపాధ్యాయులకు ఫామ్ 19ను అందజేశారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వీధి కుక్కలను నియంత్రించాలి

కోహీర్, అక్టోబర్ 17: కోహీర్ పట్టణంలో వీధి కుక్కల సంఖ్యను నియంత్రించాలని గురువారం పలు వార్డుల ప్రజలు పంచాయతీ అధికారులకు వినతిపత్రం అందించారు. కుక్కల దాడులు, అరుపులతో చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా మంది చిన్నారులపై దాడులు చేశాయని గుర్తు చేశారు.

ఘనంగా చండీహోమం

హోమం నిర్వహిస్తున్న గుమ్మడిదల మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి

గుమ్మడిదల, అక్టోబర్ 17: పౌర్ణమిని పురస్కరించుకుని ప్రసిద్ధ శైవక్షేత్రమైన బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయంలో మేదమంత్రోచ్చరణలతో చండీ హోమాన్ని నిర్వహించారు. గురువారం మండలంలోని వీరన్నగూడెంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయంలో ఈవో శశిధర్‌గుప్తా, పర్యవేక్షకుడు సోమయ్య ఆధ్వర్యంలో వేదపండితులు చండీ హోమాన్ని నిర్వహించారు. ఈహోమాన్ని గుమ్మడిదల మాజీసర్పంచ్ మూడిచింతల నరేందర్‌రెడ్డి దంపతులు నిర్వహించారు. వేదపండితులు పూర్ణాహుతితో హోమాన్ని ముగించారు. భక్తులకు తీర్థప్రసాదవితరణ, ఆశీర్వచనాలు అందజేశారు. దీనికి ముందు వీర భద్రస్వామి, భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

వ్యక్తి అదృశ్యం

శ్